1

# దేవుని గురించిన మన నమ్మకాలకు ఒక వాక్య భాగాన్ని అన్వయించడం ఎలా

## (భాగం 1)

*ప్రారంభమునకు: "ఈ వాక్య భాగం ఒక నిర్దిష్ట అంశం గురించినదా?"; "ఈ వాక్యభాగం దేవుని గురించిన మన నమ్మకాలు మరియు ఆయనకు మనుష్యులతో మరియు ప్రపంచంతో గల సంబంధానికి సంబంధించియుందా?" అని మనం ప్రశ్నించాలి. అదే అయితే, వ్యాఖ్యానించబడు వాక్యభాగం మన నమ్మకాలకు అన్వయించుకోవచ్చు.*

మన అనుదిన జీవితంలో మనం ఏం చేయాలని దేవుడు కోరుకుంటున్నాడో అది చేసుకునే ముందు మనం ఏం నమ్మాలని దేవుడు కోరుకుంటున్నాడో తెలుసుకోవాలి. మనమాయన చిత్తాన్ని జరిగిస్తుండగా, దేవున్ని గురించిన సిద్ధాంతాలను మనం సరిగ్గా అర్థం చేసుకోవాలి.

బైబిల్లోని సిద్ధాంతాలను అర్థంచేసుకునేందుకు చేసే ప్రయత్నాన్ని "వేదాంతిక వ్యాఖ్యానం" అని పిలుస్తున్నాము. ఈ పద్ధతిని వివరించాలంటే, "వేదాంతిక వ్యాఖ్యానం" అనేది బైబిలు అంశాలు అనగా దేవుడు, క్రీస్తు, సంఘంవంటి అంశాలు గురించి బైబిలు ఏం చెప్తుందో చూడడం.

కొన్నిసార్లు మన వాక్య అధ్యయనం ఒక నిర్దిష్ట వాక్యంతో ఆరంభమవదుగాని, కొన్ని ప్రశ్నలతో అనగా – "పరిశుద్ధాత్ముని గురించి బైబిలు ఏం చెప్తుంది?" అన్న ప్రశ్నలతో ఆరంభమవుతుంది. కొన్నిసార్లు మనం ఒక వాక్య భాగాన్ని చదువుతుండగా, నిర్దిష్ట అంశాన్ని కూలంకషంగా తెలుసుకొనాలనుకుంటాము. మన ప్రశ్నలకు సమాధానాలను వాక్యంనుండి ఎలా అన్వయిస్తాము? ఈనాటి ప్రజలకు బైబిలు సూత్రాలను అందించేందుకు ఏ సూత్రాలు మనకు మార్గదర్శకంగా ఉంటాయి?

ఈ పాఠంలో అంతర్లీనంగా కనబడే భావన ఏమంటే, *బైబిలు కాలంలో సత్యముగా ఉన్న విషయాలు ఈనాటికీ మనకు సత్యముగా ఉన్నాయి. కాబట్టి క్రొత్త నిబంధన క్రైస్తవులు ఏం నమ్మారో, ఏది బోధించారో దాన్ని మనం నమ్మాలి, బోధించాలి.* ఆదిమ క్రైస్తవులు ఏం నమ్మారు ఏం బోధించారు అన్న విషయమై మనం ముక్తాయింపునకు ఎలా రాగలము? బైబిల్లోని విభిన్న అంశాల గురించి నేర్చుకునేందుకు ఇది, దీని తరువాతి పాఠం ఉపకరిస్తుంది.

### స్పష్టమైన అర్థం మరియు అన్వయింపు కోసం చూడండి

మనకివ్వబడుతున్న మొదటి సూచన ఏమంటే, *ఒక అంశం పై ప్రతి వాక్య భాగంలోని స్పష్టమైన అర్థాన్ని చూడడం.* బైబిలు స్పష్టంగా ఏం చెప్తుందో దాన్ని మనం చూడాలి.

స్పష్టమైన అర్థం కోసం చూచునప్పుడు, అందులోని నిగూఢార్థములు లేదా అందులోని

రూపకాలంకార భావార్థములను చూడడం సరికాదు. ఒక వాక్య భాగంలో గ్రంథకర్త యిస్తున్న సూచన, లేదా అందులోని అలంకారములు, నిగూఢార్థములు చూడడంలో కొంత విషయం ఉన్నాగాని, అన్వయింపులోనున్న అతిప్రాధాన్య విషయమేమంటే, వాక్యభాగం స్పష్టంగా ఏం చెప్తుందన్నదే.

**అంశం 1: యేసుని దైవత్వం మరియు మానవత్వం**

యేసు దేవుని కుమారుడని వాక్యం స్పష్టంగా చెప్తుంది (మత్తయి 16:16; మార్కు 1:1; యోహాను 10:33-36). అలాగే ఆయన మానవుడనీ వాక్యం స్పష్టంగా చెప్తుంది (లూకా 19:10; 1 తిమోతి 2:5). ఈ రెండు విషయాలు ఎలా సత్యములవుతాయి? ఒక వ్యక్తి దైవికంగా, మానవునిగా ఎలా ఉండగలడు? యేసు "వాక్యమై" యున్న దేవుడై ఉన్నాడు (యోహాను 1:1). అయితే ఆయన శరీరధారి అయ్యాడు (యోహాను 1:14). ఈ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం ఎంతోమందికి కష్టతరంగా ఉండింది. ఆ అంశమే ఆది సంఘానికి ఎన్నో వివాదాలకు మూలం అయ్యింది. వేదాంతులు ఈ విషయమై కుస్తీలు పడ్డారు. యేసు దేవునిగా మరియు మానవునిగా ఎలా ఉన్నాడన్న విషయమై దైవికశాస్త్ర తరగతిలో ఎన్నో గంటలు గడిపారు. అలాగే ఇప్పటికీ కొందరు అబద్ధ బోధకులు యేసుని దైవత్వం లేదా మానవత్వంలలో ఏదో ఒకదాన్ని తిరస్కరిస్తూ అబద్ధ బోధలు ఎన్నో కల్పిస్తున్నారు.

ఇంతటి కష్టతర సిద్ధాంతమును గురించి వాక్య విద్యార్థి లేదా బోధకుడు ఏం నమ్మాలి. ఏం బోధించాలి? *స్పష్టమైన అర్థం కోసం చూసి దాన్నే గుర్తించుదము. "యేసుని గురించి బైబలు ఏం చెప్తుందని!"* ప్రశ్నిస్తే, "ఆయన దేవుడు మరియు మానవుడు" అని మనం చెప్పాలి. "ఒక వ్యక్తి దేవుడు మరియు మానవుడు అన్న విషయాన్ని మనం అర్థంచేసుకోవాలా?" శరీరధారియైయున్నాడన్న మర్మాన్ని అందరికీ అర్థమయ్యే విధంగా మనం వివరించగలమా? లేదు! అయితే మనం చేయవలసిందేమిటంటే యేసును గురించి వాక్యం చెప్తున్న విషయాన్ని నమ్మి, బోధించడం మాత్రమే! వేదాంతపర పరిశోధన మన ఉద్దేశం కాదు. ఈ సిద్ధాంత విషయమై స్పష్టమైన అర్థాన్ని గ్రహించి దానికి కట్టుబడియుందాము.

**అంశం 2: వివాహం, విడాకులు మరియు పునర్వివాహం**

మరియొక ఉదారణ నిమిత్తం వివాహం, విడాకులు మరియు పునర్వివాహం విషయమై బైబిలు ఏం చెప్తుందో చూద్దాము. ఈ అంశం నిమిత్తమై అనేక వాక్య భాగములు వివరాలనందిస్తున్నాయి. వాటిని చూద్దాము. అయితే ప్రతి వాక్యమును వ్యాఖ్యానించినా, ప్రతి బోధనను క్రోడీకరించినా, మన ప్రశ్నలకు సమాధానం వెంటనే దొరకదు. విడాకులు, వివాహం గురించిన బోధనలను అన్వయించడంలోనున్న కష్టం, అసాధ్యాం, విశ్వాసులు, వేదాంతులు ఆ వాక్యభాగాల అన్వయింపు విభిన్నంగా ఇవ్వడంలోనే ఉంది.

ఇటువంటి విషయంలో వ్యాఖ్యాన కర్తలుగా మనం ఏంచేయాలి? "స్పష్టమైన అర్థంకోసం చూడండి" అన్న మన నియమాన్ని అన్వయించి తరువాత అందులోని స్పష్టమైన బోధనను మన బోధన మరియు సాధనలో తీసుకోవచ్చు.

ఈ సత్యాన్ని వివరించేందుకు, వివాహం, విడాకులు, పునర్వివాహం పై గల ముఖ్య వాక్య భాగం మత్తయి 19:3-9ను చూద్దాము:

> పరిసయ్యులు ఆయనను శోధింపవలెనని ఆయన యొద్దకు వచ్చి – ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడుగగా, ఆయన – సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు – ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరు కాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను. అందుకు వారు – అలాగైతే, పరిత్యాగ పత్రికనిచ్చి ఆమెను విడనాడుమని మోషే ఎందుకు ఆజ్ఞాపించెనని వారాయనను అడుగగా, "ఆయన – మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి ఆలాగు జరుగలేదు, మరియు వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసుకొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు, విడనాడబడినదానిని పెండ్లిచేసుకొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితోననెను."

ఈ వాక్య భాగంలో వివాదాస్పదముగా ఉండేది 9వ వచనం, "వ్యభిచార నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసుకున్నవాడు వ్యభిచారము చేయుచున్నాడు." ఈ వాక్య భాగంలో ప్రాముఖ్యంగా ఉన్న విషయం ముందే చెప్పబడింది *ప్రాథమికంగా ఒక వ్యక్తి తన భార్యకు విడాకులివ్వాలని దేవుడు కోరుకోడు. పెళ్ళి అనేది జీవిత కాలమంతటికి సంబంధించనది* అని యేసు బోధిస్తున్నారు – వివాహం, విడాకులు, పునర్వివాహం విషయమై మనం ఏ ముగింపునకు వచ్చినా ఈ సత్యాన్నే మనం ప్రాముఖ్యంగా చెప్పాలి.

నిజానికి ఈ వాక్యభాగం యొక్క అర్థాన్ని నమ్మి, గ్రహించి మన జీవితంలో అవలంబిస్తే మనం విడాకుల తర్వాతి పునర్విహాం గురించి ఏ ఆందోళన పడము. ఎందుకంటే మన *మనసులో విడాకుల గురించే ఆలోచించము.*

**అంశం 3: క్రైస్తవుడు మరియు ప్రభుత్వ అధికారులు**

మరియొక ఉదాహరణగా, క్రైస్తవులు మరియు ప్రభుత్వ అధికారుల గురించి వాక్యం ఏం చెప్తుందో చూద్దాము. "ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడియున్నవి" అని రోమీయులకు 13:1 చెప్తుంది. ఈ వాక్యం స్పష్టంగానుండి ఇతర సంబంధిత వాక్యములతో సమాంతర అర్థాన్నిస్తుంది (చూడండి ఉదాహరణకు 1 పేతురు 2:13–15). ఈ బోధ స్పష్టంగా ఉంది: క్రైస్తవులు అధికారులకు లోబడియుండాలి. వారుంటున్న ప్రాంతపు అధికారమునకు లోబడియుండాలి.

క్రైస్తవులకు ప్రభుత్వంతో గల సంబంధం గురించి ప్రశ్నలు అడుగబడవచ్చు. అయితే ఈ వాక్య నియమమునకు ఒక్క మినహాయింపు ఉంది: "మనుష్యులకు కాదు మేము దేవునికే లోబడవలెను" (అపొస్తలుల కార్యములు 5:29). అయితే ఇతర ప్రశ్నలైన అన్యాయపు నియమాలు, అన్యాయపు యుద్ధాలు ఇంకనూ అలాగే ఉన్నాయి. అలాంటప్పుడు మనం ఈ సత్యాన్ని గుర్తుంచుకోవాలి: నియమం ప్రకారం క్రైస్తవులు పౌర అధికారులకు లోబడియుండాలి. ఆ నియమాన్ని ప్రక్కన పెట్టి ఇతర మినహాయింపుల గురించి మనం ఆలోచించకూడదు.

**సారాంశం**

ఈ మూడు ఉదాహరణల విషయాన్ని స్పష్టం చేయాలి. మనం వాక్య ధ్యానం చేస్తూ దాన్ని బోధిస్తుండగా, వాక్యం స్పష్టంగా ఏం చెప్తుందో మనం దాన్ని చెప్పవచ్చు లేదా వాక్యంలోని అస్పష్టంగా వున్న వాక్యభాగాలను కూడా ప్రముఖ్యంగా చెప్పవచ్చు. అస్పష్టంగా ఉన్న సిద్ధాంత వాక్యములను బోధించువాడు "తర్కములను గూర్చియు, వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును" (1 తిమోతి 6:4; KJV; 2 తిమోతి 2:16, 23 కూడ చూడండి). కాబట్టి మనం ఏం నమ్మాలి, ఏం బోధించాలి అన్న విషయమై అనుసరించాల్సిన మొదటి నియమం *స్పష్టమైన అర్థాన్ని చూసి, దాన్ని దృష్టించడం!*

## వాక్యంలోని వేదాంత భావనలను గుర్తించడము

"వేదాంత వ్యాఖ్యానం" విషయంలో రెండవ సూచన ఏమంటే, ఒక అంశంపై వాక్య భాగంలోని భావనను గ్రహించడం. కొన్నిసార్లు వాక్యం ఒక సత్యాన్ని స్పష్టంగా, తిన్నగా చెప్తుంది. ఉదాహరణకు "దేవుడు ప్రేమాస్వరూపి" (1 యోహాను 4:8). అయితే ఎక్కువ వేదాంత సిద్ధాంతములు వాక్యంలో పరోక్షంగా చెప్పబడ్డాయి; అవి స్పష్టంగా చెప్పబడడం కంటే గూఢంగా ఇయ్యబడ్డాయి. కాబట్టి వాక్య వ్యాఖ్యాన కర్తలముగా మనం చదువుతున్న వాక్యంలోని వేదాంత భావనల విషయమై జాగ్రత్తగా ఉండాలి.

**గూఢార్థమును చూడవలసిన అవసరత**

సంప్రదాయ వ్యాఖ్యాన పద్ధతుల విమర్శకులు కొన్నిసార్లు బైబిలు అనేది ప్రతిపాదనల కూర్పు[1] కాదని వాదిస్తుంటారు. ఇది దేవుడు మానవునికిచ్చిన ఒక ప్రేమలేఖ (ప్రేమలేఖల కూర్పు) అని వాదిస్తుంటారు. దీన్నిబట్టి బైబిలును వాక్యముల కూర్పు అని చెప్పడం ద్వారా బైబిలును తక్కువ చేసి దానికి అవకాశం ఇచ్చామని అంటుంటారు.[2]

వారు చెప్తున్న దాంట్లో కొంత సత్యముంది. బైబిల్లో ఎక్కువ ఆలోచనా వాక్యములు లేవు; నిస్సందేహంగా ఇది దేవుడు మనయెడల తన ప్రేమను వ్యక్తం చేసేందుకు ఇచ్చినది! అలాగే మనం అంగీకరించవలసిన వాక్యముల కూర్పు అని బైబిలు స్థాయిని మనం తగ్గించకూడదు.

అయితే, బైబిలు బోధనలనుండి స్థిర వాక్యములను తీయడం అన్నది తప్పు అనే విషయం మాత్రం మంచి అభిప్రాయం కాదు. మనం ఏదైనా చదివితే (లేదా వింటే) మనం కొన్ని తీర్మానాలను చేస్తుంటాం – అందులో ప్రతిపాదనలు ఉంటాయి – మనం చదివిన దానినుండి.[3] మనం దినపత్రికలో "క్రొత్త పన్ను విధానాన్ని గురించి దేశ రాజధానిలో వేలమంది ప్రదర్శన" అన్న శీర్షికను చదివితే, దాన్నిబట్టి దేశంలోని ఎక్కువమంది క్రొత్త పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు అనే ముగింపునకు వస్తాము. యితరులతో మాట్లాడేటప్పుడు, మనం చెప్పినవాటి ప్రభావమును వారు అర్థం చేసుకొన్నదాని పై ఆధారపడియుంటుంది.

అదేవిధంగా, విభిన్న బైబిలు అంశాల గురించి బైబిలు ప్రత్యక్ష వ్యాఖ్యానంకంటే పరోక్ష భావనల ద్వారానే వివరాన్నిస్తుంది. ఉదాహరణకు, దేవుని లక్షణాలలో ఒక లక్షణం ఆయన సర్వాంతర్యామి (అన్ని ప్రదేశాల్లో ఉండడం) అని చెప్తాము. అయితే బైబిలు ఎక్కడా ఈ లక్షణాన్ని ఈ మాటలలో చెప్పడం లేదు. అయితే మనకేమి కనబడుతుందంటే, "నీ

ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోదును? నీ సన్నిధినుండి నేనెక్కడకి పారిపోవుదును? నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడనున్నావు. నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు" (కీర్తనలు 139:7, 8) అన్న కీర్తనకారుడి మాటలు, ఈ మాటలను బట్టి దీని సమాంతర వాక్యంతోపాటు దేవుడు సర్వాంతర్యామి అని గ్రంథకర్త భావన అని ముక్తాయింపు ఇస్తున్నాడు.

లేఖనాలలో వేదాంత భావనలు కనబడతాయి. 1 కొరింథీయుల పత్రికను పౌలు యిలా ప్రారంభిస్తున్నాడు:

> దేవుని చిత్తమువలన క్రీస్తు యొక్క అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన పౌలును, సహోదరుడైన సొసైనేసును, కొరింథీలోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతి స్థలములో ప్రార్థించువారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది. మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపా సమాధానములు మీకు కలుగునుగాక (1 కొరింథీయులకు 1:1–3).

ఈ వాక్య భాగం అవసరమగు చారిత్రక నేపథ్యాన్నిస్తుంది. పౌలు కొరింథీ సంఘానికి పత్రికను వ్రాస్తున్నానని స్పష్టంగా పేర్కొంటున్నాడు. అయితే ఈ ప్రారంభ వాక్యంలోనున్న మరికొన్ని సంగతులను మనం చూద్దాము:

1. పౌలు ఒక అపొస్తలుడు.
2. సంఘానికి వాక్యపరమైన పేరు "దేవుని సంఘము."
3. సంఘంలోనున్నవారు పరిశుద్ధపరచబడినవారు.
4. క్రైస్తవులు పరిశుద్ధపరచబడి "పరిశుద్ధులు" అని పిలువబడ్డారు.
5. క్రైస్తవులు పిలువబడినవారు (లేదా "ఎన్నిక కాబడినవారు"; చూడండి 2 పేతురు 1:10; KJV).
6. క్రైస్తవులు ప్రభువు నామమున పిలువబడ్డారు.
7. యేసు ప్రభువు మరియు క్రీస్తు.
8. దేవుడు క్రైస్తవులకు తండ్రియైయున్నాడు.

*ఇటువంటి వేదాంత గూఢార్థములను గుర్తించడం వ్యాఖ్యానకర్తలుగా మన మొదటి, ఏకైక కర్తవ్యం కాదు. వ్యాఖ్యాన కర్తలుగా మన మొదటి బాధ్యత మూడు విధాలుగా ఉంది.* వాక్య భాగమును దాని స్వీయనేపథ్యంలో అర్థం చేసుకోవడం, అది అందున్న గ్రంథమునకు ఎలా సంబంధించియుందో చూడడం మరియు దానిని మొదటి పాఠకులు ఎలా అర్థం చేసుకున్నారో చూడడం. ఇంతకు ముందు చూసినట్లుగానే అటువంటి *వేదాంత సత్యములను గుర్తించే ప్రయత్నం చేయండి.* దేవుని గురించి మరియు ఆయన మానవులతో గడిపే సంబంధం గురించి తెలుసుకోవడానికి మనం వాక్యాన్ని చదువుతాము. కాబట్టి మనం చదువుతున్న వాక్యంలోని వేదాంత గూఢార్థములను గుర్తించాలి.

వాక్యంలోని అంతర్భావాలకు మన కళ్ళు, చెవులు తెరువబడి బైబిలును చదివినప్పుడు, మనం వేదాంత సిద్ధాంత సత్యాలను నేర్చుకొంటాం – ప్రతిపాదనలలో ఈ సత్యాలు చెప్పబడ్డాయి, మరియు సత్యమును వదిలిపెట్టకూడదు.

**ఉదాహరణ: యోహాను 8లో యేసు వ్యభిచార స్త్రీని కలుసుకోవడం**

యోహాను 8:1–11లో యేసు వ్యభిచారంలో పట్టబడిన స్త్రీని కలవడం చూస్తున్నాము. ఆ స్త్రీ యేసు యొద్దకు తేబడింది. ధర్మశాస్త్ర ప్రకారం ఆమెను రాళ్ళతో కొట్టవలెనా అని అక్కడి విమర్శకులు అడిగారు. అందుకాయన "మీలో పాపంలేనివారు మొట్టమొదటి రాయి ఆమె మీదవేయండి" (యోహాను 8:7) అని అన్నారు. అప్పుడు వారందరూ వెళ్ళిపోగా, "నీవు వెళ్ళి ఇక పాపము చేయకుము" అని ఆయన అన్నారు (యోహాను 8:11బి; KJV). మిగతా విషయాలకంటే, ఈ కథ ఈ సత్యాన్ని నేర్పుతుంది (1) యేసు పాపులను క్షమించి ప్రేమిస్తారు (2) యేసు పాపాన్ని శిక్షించలేదు. నిజానికి యేసుని లక్షణాల గురించి, ఆయన ప్రేమ, ఆయన దయ గురించి మనం నమ్మిన సత్యాలు. ఉదాహరణకు ఆయన ఈ లక్షణాల గురించి సువార్తలలోని కథలు మనకు చెప్తున్నాయి.

**ఉదాహరణ: లూకా 15లోని మూడు ఉపమానాలు**

మరియొక ఉదహరణగా, లూకా 15లోని తప్పిపోయిన గొఱ్ఱె, పోగొట్టబడిన నాణెం, తప్పిపోయిన కుమారుని ఉపమానములను చూద్దాము. ఆయన పాపులను చేర్చుకున్నాడని, వారితో భోజనం చేశాడన్న విమర్శకు ప్రతిస్పందనగా వీటిని చెప్పారు (లూకా 15:1, 2). పాపులు పశ్చాత్తాపపడాలని దేవుడు కోరుకుంటాడని, అలాంటప్పుడు వారి పశ్చాత్తాపానికి ఆయన ఎంతగానో సంతోషిస్తాడని విమర్శకు పరోక్షంగా సమాధానమిచ్చాడు. ఈ ఉపమానంలోని విషయమేమంటే, పాపులను చేర్చుకోవడం ద్వారా యేసు విమర్శింపబడ్డాడు అలా చేయడం ద్వారా ఆయన పాపుల యెడల దేవుని ప్రేమను చూపించాడు. ఇందుకు విరుద్ధంగా యేసు యొక్క విమర్శకులు (లూకా 15లోని పెద్ద కూమారునివలె) పాపుల యెడల చెడు వైఖరిని చూపిస్తున్నారు. *దేవుడు పాపులను ప్రేమిస్తున్నాడని* ఉపమానములు చెప్తున్నాయి.

**ఉదాహరణ: హెబ్రీయులకు 5:8–10 ప్రకారం క్రీస్తుకు లోబడడం**

మూడవ ఉదాహరణ హెబ్రీయులకు 5:8–10లో కనబడుతుంది. "ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై ... తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను." క్రీస్తు రక్షకుడని ఈ వాక్యం చెప్తుంది. అంతేగాకుండా, ఆయన ఎవరిని రక్షిస్తాడన్న విషయమై మరింత సమాచారాన్ని యిస్తుంది. "తనకు విధేయులైన వారినందరిని" ఆయన రక్షిస్తాడు. కాబట్టి, ఇందులోనున్న భావన ఏమంటే, మనం క్రీస్తుచేత రక్షింపబడాలంటే మనమాయనకు లోబడియుండాలని ఈ వాక్యభాగం యొక్క ప్రాథమిక ఉద్దేశం ఇది కాకపోయినా, ఇదే భావనను యిస్తుంది. ఈ సత్యం బైబిల్లోని మతేతర వాక్యంతో విభేదించడం లేదు కాబట్టి రక్షింపబడుటకు విధేయత అవసరం అన్న విషయాన్ని వాక్య సిద్ధాంతముగా మనం అంగీకరించవచ్చు.

**సారాంశము**

వ్యాఖ్యానకర్త బైబిలును క్రమబద్ధంగా చదవాలి అందులోనున్న వేదాంత భావనలు

గురించి వాక్యం ఏం చెప్తుందో చూడాలి. బైబిలు అంశములను గురించి కొన్నిసార్లు బైబిలు ప్రత్యక్ష వాక్యాన్ని యిస్తుంది. అయితే బైబిలు కేవలం విధులు, స్థిరవాక్యాలతోనే నింపబడి యుండలేదుగాని ఇంకనూ చరిత్ర, జీవితగాథలు, వృత్తాంతములు, పద్యములు, పత్రికలు, ప్రవచనములు, భవిష్యసాహిత్యపర మరియు జ్ఞాన సాహిత్యముతో నింపబడియుంది. బైబిలు సిద్ధాంతాలను నేర్చుకునేటప్పుడు రకరకాల సంబంధిత వాక్య భాగములను చూడాలని వాక్యం నేర్పుతుంది. “ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం” అన్నది వాక్య స్వభావం.

అలాగే లేఖనాలలో వేదాంత అంతరార్థలను వెదకుటలో కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. ఒక ప్రమాదమేమంటే, వాక్యంలో లేనటువంటి భావాన్ని మనం ఒక్కొసారి భావించగలము. యోహాను 3:16 మరియు కొన్ని సమాంతర వాక్యభాగాములు విశ్వాసం చేతనే రక్షంపబడతామని బోధిస్తున్నాయి. కాబట్టి మనం కేవలం “విశ్వాసం” చేతనే రక్షింపబడతాము అని క్రొత్త నిబంధన బోధిస్తుందని కొందరు చెప్తారు. అయితే విశ్వాస సంబంధిత వాక్య భాగములు ఈ గూఢార్థమును ఇవ్వడం లేదు అలాగే మనం రక్షింపబడుటకు విధేయత అవసరం అని మరోచోట చూస్తున్నాము.

మరియొక ప్రమాదమేమంటే, ఒక వాక్యభాగం యొక్క భావనను ఉన్న దానికంటె మరి ఎక్కువగా చెప్పడం. ఇంతకు ముందు చెప్పుకున్న వేలమంది దొమ్మిగుల విషయంలో, ఒక్క శీర్షికను ఆధారం చేసుకొని, దేశంలోనున్న “ప్రతి ఒక్కరు” క్రొత్త పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పడం సమంజసం కాదు.

1 కొరింథీయులకు 1:1, 2 యిలా చెప్తుంది,

> దేవుని చిత్తమువలన యేసు క్రీస్తు యొక్క అపొస్తలుడుగా ఉండుటకు పిలువబడిన పౌలును సహోదరుడైన సొస్తెనేసును, కొరింథీలోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధపరచబడిన వారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతి స్థలములో ప్రార్థించువారికందరికిని శుభమని వ్రాయునది.

ఈ వాక్యభాగం పౌలు అపొస్తలుడని చెప్తుంది అయితే ఇంకా ఎవరు అపొస్తలునిగా పిలువబడుతున్నారో చెప్పడం లేదు.

లేఖనాలను తప్పుగా ఉపయోగించడం అనే ప్రమాదం నుండి మనలను మనం ఎలా రక్షించుకోగలం? మొదటిగా, ఆధారం ఉన్న వాటినే మనం అభిప్రాయంగా లెక్కించాలి. రెండవదిగా, ఒక వాక్యం గురించి మరో వాక్యం మరోచోట చెప్తున్న భావంతో పోల్చి చూడాలి. అలా చేయడం ద్వారానే మన అభిప్రాయాన్ని స్థిరపరచాలి. అప్పుడు వాక్యంలోనున్న అంతరార్థాలను అంగీకరించవచ్చు.

## ముగింపు

ఈ పాఠంలో ఇయ్యబడిన రెండు సూచనలు వివాదాస్పదంగా ఉన్నట్లుంటాయి. “ఒక అంశంపై లేదా ఒక వాక్య భాగంలోని స్పష్టమైన అర్థాన్ని చూడండి” అని ఒకటి చెప్తుండగా, “ఒక అంశంపై లేఖనాల వేదాంత అంతర్భావమును చూడండి” అని మరొకటి చెప్తుంది. నిజానికి ఈ రెండు భావములు ఒకదానినొకటి సంబంధించినవి. వాక్యభాగం స్పష్టంగా ఏం చెప్తుందో దాని సహాయంతో మనం వాక్య అంశముపై మంచి అభిప్రాయమునకు రావచ్చు.

మనం రక్షించబడుటకు ఏం నమ్మాలని, ఏం చేయాలని దేవుడు కోరుకుంటున్నాడో మనం అర్థం చేసుకోగలము.

---

సూచనలు

[1]ఒక ప్రతిపాదన అనేది ఒక వాస్తవము తప్పు లేక సత్యం అని తెలిపే వాక్యం. [2]విమర్శకుల వాదం అసంబద్ధమైనది: స్థిర వాక్యములను తప్పు అని చూపించడానికి స్థిరవాక్యములనే ఉపయోగిస్తున్నారు. “స్థిర వాక్యంలో సత్యమును చెప్పడం తప్పు” అనేది ఒక స్థిర వాక్యం. [3]మన ముక్తాయింపులను వ్యతిరేకంగా చెప్పినా, చెప్పకపోయినా మనుష్యులు ఎంత నిర్మాణాత్మకంగా ఉంటారంటే, మనం విన్నది. అనుభవించినది మన మనసులలో స్థిర అభిప్రాయములను కలుగజేస్తుంది. దేవుని గురించిన స్థిరవాక్యములను అభిప్రాయములను సంపాదించుకునేందుకు బైబిలును చదువకూడదన్నది అసంబద్ధమైనది.